క్లుప్తంగా

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నేడు

చీరాల: చీరాల మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం గురువారం ఉదయం 11గంటలకు మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాస రావు అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కార్యాలయ అధికారులు తెలిపారు. సమావేశానికి మున్సిపల్ కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, శాఖల అధికారులు హాజరుకావాలన్నారు.

ఘనంగా అంకమ్మ తల్లి తిరునాళ్ల

చీరాల టౌన్: మండలంలోని ఈపూరుపాలెంలో కొలువై ఉన్న శ్రీ అంకమ్మ తల్లి వార్షికోత్సవాలు బుధవారంతో వైభవంగా ముగిశాయి. గతమూడు రోజుల పాటు నిర్వహించిన వేడుకల్లో భాగంగా మొదటిరోజు అమ్మవారి గ్రామ పర్యటన, జల బిందెలు, పసుపు కుంకుమ ఊరేగింపు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారిని వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు జరిపించారు.

ప్రతిభా పరీక్షల్లో పందిళ్లపల్లి విద్యార్థుల సత్తా



ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

వేటపాలెం: పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా నిర్వహించిన ప్రతిభా పరీక్షల్లో ప్రతిభ కనపర్చి బహుమతులు గెలుపొందారని హెచ్‌ఎం బి. వెంకటేశ్వరావు బుధవారం తెలిపారు. ఈ నెల 25వ తేదీన 6 నుంచి 9వ తరగతుల విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా ప్రతిభా పరీక్షలు నిర్వహించగా.. సీనియర్స్, జూనియర్స్ విభాగంలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారన్నారు. విద్యార్థులకు చీరాల డివిజన్ డిప్యూటీ ఎడ్యుకేషన్ అధికారి ఆర్. శ్రీనివాసులు సర్టిఫికెట్లు బహూకరించారని తెలిపారు. సీనియర్స్ విభాగంలో దోగుపర్తి వర్షిత కృష్ణ, గూడూరు యామిని యోజిత, ప్రథమ స్థానం, జూనియర్స్ విభాగంలో పింజల జ్యోత్స్న, పిచ్చుక గగన్ దీపక్‌సాయి, ద్వితీయ బహుమతులు పొందారన్నారు. ఉపాధ్యాయులు యు. వేణుగోపాల్, లలితపరమేశ్వరి, భవానిదేవి, చైతన్య, నారాయణ, శివశంకర్, శేఖర్, విజయ వర్ధన్‌రాజు, రత్నం, నరసింహులు, శారద, డేవిడ్ అభినందించారు.

పండ్ల మొక్కల పంపిణీ

వేటపాలెం: రామన్నపేట పంచాయతీ సమైక్య నగర్‌లో ప్రాటెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ కన్‌స్ట్రక్షన్, క్లౌడ్స్ వుడ్ కన్‌స్ట్రక్షన్ సౌజన్యంతో పండ్ల మొక్కలు ఎంపీడీఓ రూతమ్మ బుధవారం పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటికి రెండు మొక్కల (సీతాఫలం, దానిమ్మ) రకాల వంతున 400 పండ్ల మొక్కలు పంపిణీ చేశామన్నారు. కార్యదర్శి సురేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

పుష్పరాజ్ సేవలు ప్రశంసనీయం

బల్లికురవ: మూడు దశాబ్దాలపాటు ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన యం. పుష్పరాజ్ సేవలు ప్రశంసనీయమని బాపట్ల జిల్లా ఏపీటీఎఫ్ అధ్యక్షుడు ఏ. శేఖర్‌బాబు కొనియాడారు. మండలంలోని కోటావారి పాలెం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ గురువారంతో ఉద్యోగ విరమణ చేయనున్న పుష్పరాజ్‌ను దుశ్శాలువాలతో సత్కరించారు. పుష్పరాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు గోలి శ్రీనివాసరావు, కంభంపాటి ప్రశాంత్, ఉపాధ్యాయులు కె. కోటయ్య, యం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే సంక్షేమ ఫలాలు



అద్దంకి: మాట్లాడుతున్న సమన్వయకర్త



కామేపల్లి: పార్టీలో చేరిన నాయకులతో సమన్వయకర్త

అద్దంకి: రాష్ట్రంలో సుపరిపాలన సంక్షేమ పథకాల కొనసాగింపు కోసం వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరలా గెలిపించువాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన బుధవారం రేషన్ డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమన్వయకర్త మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఆంధ్ర రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఆయన కోవిడ్ కష్టకాలంలోనూ సంక్షేమ రథాన్ని ముందుకు నడిపించారని గుర్తు చేశారు. అన్న మాట ప్రకారం పింఛన్ల పెంపు, విడతల వారీగా డ్వాక్రా రుణమాఫీ తదితర పథకాలను కొనసాగిస్తున్నారని చెప్పారు. ప్రజా సంక్షేమం ఓర్వలేని టీడీపీ తాను ఒంటరిగా ఎదుర్కొనలేక పొత్తులతో ఓడించాలని చూస్తోందన్నారు. పొత్తులు పెట్టుకున్నా మరిన్ని పార్టీలు ఏకమైనా రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం సాధించడం తథ్యమన్నారు. అద్దంకి నియోజకవర్గంలోనూ పార్టీని గెలిపించి జగన్‌మోహన్‌రెడ్డికి కానుక ఇచ్చే విధంగా ముందుకు వెళ్లాలన్నారు. వచ్చే నెల 10వ తేదీన కొరిశపాడు మండలంలోని పి. గుడిపాడు వద్ద నిర్వహించనున్న సిద్ధం సభకు భారీ సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. పార్టీ మండల కన్వీనర్ గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డి, స్థానిక నాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

ఒంటరిగా గెలవలేకే..

సంతమాగులూరు (అద్దంకి): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఎన్నికల్లో ఒంటరిగా గెలిచే సత్తా లేకే చంద్రబాబు పొత్తులు పెట్టుకుంటున్నాడని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. కామేపల్లి గ్రామానికి చెందిన డి. నాగరాజు, రాపూడి సతీష్, కె. కోటయ్య టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో బుధవారం చేరారు. వారికి సమన్వయకర్త కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సమన్వయకర్త మాట్లాడుతూ నలభై ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు ఒంటిగా పోటీ చేసే సత్తా లేదన్నారు. కహనిమిరెడ్డికి లక్కెపోగు రత్తయ్య, లక్కెపోగు జామయ్య, వీ శివ తమ మద్దతు తెలిపారు.

వలంటీర్ల సేవలు అభినందనీయం



మార్టూరులో పురస్కారాలు అందజేస్తున్న సమన్వయకర్త బాలాజీ



వలంటీర్లను సత్కరిస్తున్న యడం బాలాజీ

యద్దనపూడి: వలంటీర్ల సేవలు అద్భుతమని సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమని నియోజకవర్గ సమన్వయకర్త యడం బాలాజీ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన యద్దనపూడి ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఉత్తమ సేవలు అందించిన వలంటీర్లకు సర్టిఫికెట్లు, అవార్డులు అందించి శాలువాలతో సత్కరించారు. ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమన్నారు. అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు వలంటీర్లు సైనికులుగా పనిచేస్తున్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను దోచుకున్నారని విమర్శించారు. తహసీల్దారు నాగరాజు, ఎంపీడీఓ శివసుబ్రమణ్యం, జెడ్పీటీసీ చుండి లక్ష్మీనారాయణమ్మ, ఎంపీపీ పులగం రజని, ఈఓఆర్డీ శ్రీనివాసరావు, బాపట్ల పార్లమెంటరీ జిల్లా కార్యదర్శి తమ్మా అమ్మిరెడ్డి, సర్పంచ్ వల్లేరు రేణుక పాల్గొన్నారు.

ప్రజలకు, ప్రభుత్వానికి వారధులు వలంటీర్లు

మార్టూరు: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు నిర్విరామంగా అందించటం ద్వారా గ్రామ వలంటీర్‌లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేయటం గర్వకారణం అని పర్చూరు నియోజక వర్గ సమన్వయ కర్త యడం బాలాజీ అన్నారు. స్థానిక విజయలక్ష్మి కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన వలంటీర్‌లకు వందనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మరోసారి అధికారాన్ని వైఎస్సార్‌సీపీ దక్కేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సేవా వజ్ర, సేవారత్న, సేవా మిత్ర పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి. నితిన్, సర్పంచ్ భూక్యా సునీతా బాయి, ఉప సర్పంచ్ కాకోలు రామారావు, ఎంపీపీ భూక్యా శాంతి భాయి, నాయకులు ఉప్పలపాటి చెంగలయ్య, పఠాన్ కాలేషవలి, రవిచంద్, సుకుందరావు, గడ్డం మస్తాన్‌వలి, మైలా నాగేశ్వరరావు, బాబు నాయక్, రాజా నాయక్, మోషే నాయక్ పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల నెరవేర్చిన సీఎం జగన్



ఇళ్ల పట్టాలను అందిస్తున్న ఎమ్మెల్యే కరణం బలరాం, సమన్వయకర్త కరణం వెంకటేష్

చీరాల: ప్రతి పేదవాడికి నివేశన స్థలం, పక్కా ఇళ్లు ఆ ఇంటిపై శాశ్వత హక్కు ఉండేలా రిజిస్ట్రేషన్ చేయించి చారిత్రాత్మకమైన ఘట్టానికి ఆద్యుడిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచారని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కరణం వెంకటేష్ అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో చీరాల మండలంలోని పంచాయతీలకు చెందిన 534 మంది లబ్ధిదారులకు మంజూరైన ఇళ్ళకు రిజిస్ట్రేషన్ పట్టాలు, జగనన్న సంపూర్ణ దళిత భూహక్కు పథకం ద్వారా ఎస్సీ కార్పొరేషన్ నుంచి 144 మందికి భూమి పత్రాలను పంపిణీ చేశారు. లబ్ధిదారులకు పత్రాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 2019 లో సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ నవరత్నాల ద్వారా అభివృద్ధికి నిలువుటద్దంగా మారారన్నారు. రానున్న ఎన్నికల్లో చీరాల ఎమ్మెల్యేగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కరణం వెంకటేష్‌ను అత్యంత మెజార్టీతో గెలిపించి సీఎం జగన్‌కు కానుక ఇవ్వాలని కరణం బలరాం సూచించారు. సమన్వయకర్త కరణం వెంకటేష్ మాట్లాడుతూ తారతమ్యాలు లేని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తరతరాలుగా కొనసాగేందుకు ప్రజలందరూ ఉత్సాహంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్, తహసీల్దార్ కె.నాసరయ్య, ఎంపీడీఓ శోభారాణి, మున్సిపల్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, కార్పొరేషన్ డైరెక్టర్ జి.శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు ఆసాది అంకాలరెడ్డి, బి.సుబ్బారావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎన్.రాజ్ కుమార్, ఆర్‌బీకే చైర్మన్ కావూరి రమణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బోయిన కేశవులు, నాయకులు శివపార్వతి, బిట్రా శ్రీను, రమణ, శ్రీనివాసరెడ్డి, నారాయణ, నాగిరెడ్డి, పోలయ్య పాల్గొన్నారు.

గర్భిణులు వైద్యుల సూచనలు పాటించాలి

చీరాల టౌన్: గర్భిణులు విధిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఈపూరుపాలెం పీహెచ్‌సీ వైద్యులు శ్రీదేవి సూచించారు. బుధవారం ఈపూరుపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో గ్రామంలోని గర్భిణులకు పీహెచ్‌సీలో వైద్య పరీక్షలను చేశారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. ఆరోగ్యకేంద్రం సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలున్నారు.

ఘనంగా టైలర్స్ డే

చీరాల టౌన్: దర్జీల దినోత్సవం బుధవారం కొత్తపేట గ్రామంలో టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వృత్తిలో రాణించేందుకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని ఆకాంక్షించారు. మాజీ సర్పంచ్ చుండూరు వాసు, దామర్ల శ్రీకృష్ణ, టైలర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు మగ్దుమ్‌బాషా, అధిక సంఖ్యలో టైలర్లు పాల్గొన్నారు.

నేడు మినీ జాబ్ మేళా

చీరాల అర్బన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ వారి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం చీరాల రూరల్ మండలం ఈపూరుపాలెంలోని ఎస్‌కేబీఎం ఐటీఐ కాలేజీలో నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఇ.తమ్మాజీ తెలిపారు. జాబ్ మేళాలో ఐసీఐసీ బ్యాంక్, హీరో మోటార్స్, స్కిల్ సోనిక్స్ కంపెనీలు హాజరవుతున్నాయన్నారు. పదోతరగతి, ఇంటర్, డిగ్రీ వరకు చదువుకున్న, 18–35 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీయువకులు పూర్తి బయోడేటాతో హాజరుకావాలన్నారు.

బాలికల ఉన్నత పాఠశాలకు కుర్చీల వితరణ

చీరాల రూరల్: ఇంటర్నేషనల్ వాకర్స్ ఎన్‌ఆర్‌అండ్‌పీఎం చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కస్తూర్బా గాంధీ మున్సిపల్ బాలికోన్నత పాఠశాలకు రూ. 7,000 విలువ కలిగిన 10 కుర్చీలను అసోసియేషన్ జాలీవాకర్ దోగుపర్తి వెంకట సురేష్ సహకారంతో హెచ్‌ఎం టి. కృష్ణమోహన్‌కు అందజేశారు. అలానే కేపాల్ ఆయిల్ మిల్ జనరల్ మేనేజర్ సత్యనారాయణ సహకారంతో రామ స్తంభం అన్నదాన కార్యక్రమానికి ఒక బియ్యం బస్తా అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు పోలుదాసు రామకృష్ణ, దోగుపర్తి వెంకట సురేష్, చారుగుళ్ల గురు ప్రసాద్, దోగుపర్తి వెంకట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రతిష్ట మహోత్సవాలు



ప్రతిష్టా వేడుకల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందుతున్న హనిమిరెడ్డి

బల్లికురవ: బల్లికురవలో వరసిద్ది వినాయకుని వాయు, శిఖల కలశ ప్రతిష్ట మహోత్సవాలు బుధవారంతో వైభవంగా ముగిశాయి. వేదపండితులు చింతలపాటి హరిసూర్య సుబ్రమణ్య సిద్ధాంతి, అన్నవరపు మణికంత, పి. శ్రీనివాస శర్మ బృందంచే ఉదయం 10 గంటలకు ప్రతిష్టా మహోత్సవాలు వేదమంత్రోచ్ఛరణలతో పూర్తి చేశారు. గత్తన్యాసం, బీజన్యాసం రత్నన్యాసం, యంత్రస్థాపన, కళాన్యాసం, కుంభాభిషేకం, ఆ తదుపరి అన్న సంతర్పణ చేపట్టారు.

గణపతిని ఆరాధిస్తే అష్టైశ్వర్యాలు..

సకల దేవతలకు అధిపతి అయిన గణపతిని ఆరాధిస్తే అష్టైశ్వర్యాలతోపాటు ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని అద్దంకి వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. బుధవారం బల్లికురవలో జరిగిన ప్రతిష్టా వేడుకల్లో ఆయన పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. బల్లికురవ, వల్లాపల్లి సొసైటీల అధ్యక్షులు గుర్రం రంగారావు, మంచ్యాల శ్రీనివాసరెడ్డి, పార్టీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లి అంజనీ ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సమన్వయకర్త యడం బాలాజీ

యద్దనపూడి: మండల కేంద్రమైన యద్దనపూడిలో బుధవారం సాయత్రం వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త యడం బాలాజీ ప్రారంభించారు. తొలుత గ్రామంలో భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్సీ కాలనీలోని దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, అంబేడ్కర్ విగ్రహాలకు గ్రామసెంటర్‌లో ఉన్న మాజీ పౌర సరఫరాల శాఖ మంత్రి గొట్టిపాటి హనుమంతురావు, మాజీ ఎమ్మెల్యే గొట్టిపాటి నరసింహరావు కాంస్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ పులగం రజనీ, నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు పాలెపోగు రాంబాబు, వైస్ ఎంపీపీ ఐమాల శ్యాంసన్, మండల యూత్ విభాగం అధ్యక్షుడు బొబ్బేపల్లి శ్రీకాంత్, సీనియర్ నాయకులు చిలుకూరి కృష్ణయ్య, సన్నెబోయిన వెంకటప్పయ్య, జంపాని కోటి, సర్పంచ్‌లు మేకా సుధాకర్, మున్నంగి బసివిరెడ్డి, రాయి పృధ్వీరాజ్, తనుబొద్ది వీరారెడ్డి, వల్లేరు రేణుక, చెరుకూరి వేణు, తూబాటి బాలకృష్ణ, ఆయా గ్రామాల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత విద్యకు దరఖాస్తు చేసుకోండి



ఉచిత విద్యకు ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన ఎంఈఓలు

బల్లికురవ: ప్రయివేటు పాఠశాలలో ఉచిత విద్యను అభ్యసించేందుకు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంఈఓ 1, 2 రమేష్‌బాబు, వస్త్రం నాయక్ బుధవారం తెలిపారు. ప్రయివేటు స్కూల్‌లో ఉచిత విద్యను పొందే వివరాలను తెలియజేశారు. 2019 ఏపీ విద్యా హక్కు చట్టం సెక్షన్ 12(1) సీ ప్రకారం దారిద్ర్య రేఖకు దిగువనున్న కుటుంబాల్లోని విద్యార్థులు అర్హులన్నారు. 2024–25 విద్యా సంవత్సరంలో 1వ తరగతిలో ప్రవేశం పొందగోరే వారు. ఎస్సీ, ఎస్టీలకు 10 శాతం, బీసీలకు 6 శాతం, హెచ్ఐవీ, విభిన్న ప్రతిభావంతులకు 5 శాతం రిజర్వేషన్ ఉంటుందన్నారు. స్టేట్ సిలబస్, సీబీఎస్ఈ బోధించే స్కూల్‌లను ఎంపిక చేసుకోవచ్చన్నారు. విద్యార్థి ఆధార్, కుల, ఆదాయ, రేషన్‌కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫొటోతో పాటు ఎమ్మార్సీ కార్యాలయం, గ్రామ సచివాలయం, నెట్ సెంటర్లలో మార్చి 25 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసువచ్చని ఎంఈఓలు వివరించారు.

పేదల కోసం సుపరిపాలన



స్వర్ణ సచివాలయ సముదాయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ వాసుబాబు

స్వర్ణ (కారంచేడు): పేద ప్రజలకు అందుబాటులో నాణ్యమైన సుపరిపాలన అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థ ఎంతో ఉపయోగకరంగా ఉందని ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు అన్నారు. బుధవారం ఆయన మండలంలోని స్వర్ణలో ఏర్పాటు చేసిన సచివాలయ భవన సముదాయం ప్రారంభించారు. సుమారు రూ. 50 లక్షల నిధులతో నిర్మాణం చేపట్టిన సచివాలయ భవనం, డిజిటల్ లైబ్రరీ, రైతు భరోసా కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆ భవన సముదాయానికి ఎదురుగా సుమారు 3 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన చిల్డ్రన్ పార్క్, వాకింగ్ ట్రాక్‌లను ప్రారంభించి మాట్లాడారు. జెడ్పీటీసీ సభ్యురాలు యార్లగడ్డ రజనీ శ్రీనివాసరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ దండా చౌదరిబాబు, మండల కోఆప్షన్ మెంబర్ ముల్లా నూర్ అహ్మద్, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు కొర్రపాటి అనీల్, కారుమూడి సుబ్బారెడ్డి, యర్రం లక్ష్మారెడ్డి, చల్లా సుబ్బారెడ్డి, మాదాసు సుబ్బారావు, గుమ్మడి రామ్మోహనరావు, యార్లగడ్డ పాపారావు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలపై విచారణ



సూచనలిస్తున్న ఆర్డీఓ రవీందర్

పర్చూరు (చినగంజాం): పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల గురించి బాపట్ల ఆర్డీఓ జి. రవీందర్ విచారణ నిర్వహించారు. బుధవారం స్థానిక రాజ్యలక్ష్మి కళ్యాణ మండపంలో నిర్వహించిన పోలింగ్ అధికారుల సమావేశంలో మాట్లాడారు. పర్చూరు తహసీల్దార్ సుబ్బయ్య, మార్టూరు తహసీల్దార్ సంధ్యశ్రీ, ఇంకొల్లు తహసీల్దార్ ప్రమీల, చినగంజాం తహసీల్దార్ ఫణీంద్రబాబు, బాపట్ల డీఎస్పీ సీహెచ్ మురళీకృష్ణ, సీఐ సీతారామయ్య పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి చేరిన 50 కుటుంబాలు



వైఎస్సార్‌సీపీలోకి చేరిన ఎన్టీఆర్ కాలనీ వాసులు

అద్దంకి రూరల్: అద్దంకి 20వ వార్డు ఎన్టీఆర్ కాలనీకి చెందిన 50 కుటుంబాలవారు టీడీపీని వీడి బుధవారం కౌన్సిలర్ గుంజి శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు కాకాని రాధకృష్ణమూర్తి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వైఎస్సార్ సీపీ నాయకుడు పానెం నరసింహారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మాజీ సర్పంచ్ చుండూరి వాసు దాతృత్వం

చీరాల రూరల్ : తన తండ్రి చుండూరి నాగయ్య స్ఫూర్తితో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరి వాసు టైలర్స్ డేను పురస్కరించుకుని బుధవారం 20 మంది నిరుపేద మహిళలకు 4.50 లక్షలు విలువ కలిగిన ఎలక్ట్రిక్ కుట్టు మిషన్లు ఉచితంగా అందజేశారు. కొత్తపేటలోని సీతారామానుజమ్మ కళ్యాణ మండపంలో చుండూరు నాగయ్య ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు నూకతోటి బాబురావు, మాచవరపు జూలియన్, నల్లబోతుల మోహన్ కుమార్ ధర్మా, లింగం జయరాజు, పులిపాటి బాబురావు, దామర్ల శ్రీకృష్ణ, పేర్లినాని, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సైన్స్ దినోత్సవం

చీరాల అర్బన్: విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం పట్ల అభిరుచి పెంపొందించేందుకు సైన్సు ప్రదర్శనలు ఏర్పాటు చేయడం అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా బుధవారం పేరాలలోని ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. చీరాల శ్రీగౌతమి విద్యాసంస్థల ఆధ్వర్యంలో శ్రీగౌతమి ఈటెక్నో స్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు.

వేటపాలెం: పందిళ్లపల్లి జెడ్పీ హైస్కూల్‌లో డిప్యూటీ ఎడ్యుకేషన్ అధికారి ఆర్. శ్రీనివాసులు బుధవారం ప్రారంభించారు. ఎగ్జిబిషన్ పలువురిని ఆకట్టుకుంది.

అద్దంకి రూరల్: స్థానిక కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగం నుంచి ప్రసాద్, నయూబ్ పలుఅంశాలను తెలియజేశారు. అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంకొల్లు (చినగంజాం): విద్యార్థులు చిన్నతనం నుంచే శాస్త్రీయ ఆలోచనతో విద్యనభ్యసించాలని ఇడుపులపాడు విద్యాపరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పిడవర్తి పేరిరెడ్డి అన్నారు. జాతీయ సైన్సు దినోత్సవం బుధవారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు.

ఇంకొల్లు నివేదిత పాఠశాలలో..

నివేదిత పాఠశాల ఆవరణలో ప్రిన్సిపాల్ పి. సుధాకర్ అధ్యక్షతన పలు కార్యక్రమాలను నిర్వహించారు. మన భారత దేశ శాస్త్ర వేత్తలవేష ధారణతో చిన్నారులు అలరించారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు రావాలి

చీరాల అర్బన్: విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు రావాలని డీఈఓ కె.నారాయణరావు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆప్కాస్ట్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పాఠశాలల్లో సైన్స్ ఎగ్జిబిషన్లు నిర్వహించారు.

పర్చూరు (చినగంజాం): జాతీయ సైన్సు దినోత్సవాన్ని బుధవారం నాగుబడి రంగయ్య బధిరుల పాఠశాలలో విద్యార్థులు నిర్వహించారు.

కొడవలివారిపాలెం (కారంచేడు): చీరాల గీతా సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బహుమతులు ప్రదానం చేశారు.

చినగంజాం: పెదగంజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎం. దేవదత్తం ఆధ్వర్యంలో నిర్వహించారు.

అద్దంకి రూరల్: విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలని ఎంఈవో సుధాకరరావు అన్నారు.

బాబు, పవన్‌ల మాయలో పడవద్దు



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న హనిమి రెడ్డి

బల్లికురవ: చంద్రబాబు ఆయన దత్తపుత్రుడు పవన్‌కల్యాణ్ మాయమాటలు నమ్మి మోసపోవద్దని అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. బుధవారం రాత్రి రచ్చబండ కార్యక్రమంలో భాగంగా కొండాయపాలెం గ్రామాల్లో పర్యటించారు. హ్యాట్రిక్ కొట్టానని గొప్పలు చెప్పుకునే ఎమ్మెల్యే ఇక్కడ ఏమీ అభివృద్ధికి పాటుపడలేదన్నారు. బల్లికురవ, కొండాయపాలెం గ్రామాల ప్రజలు హనిమిరెడ్డికి బ్రహ్మరథం పట్టారు. బీవీ కృష్ణారెడ్డి, మంచాల శ్రీనివాసరెడ్డి, డి. బ్రహ్మ రెడ్డి, జె. మాతయ్య, పావులూరి చందు, దానారావు, షేక్ శ్రీనువలి, బండి గంగా ప్రసాద్, కొక్కెర సత్యనారాయణ, కందిమళ్ల హనరాథ బాబు, ఏల్చూరి రవీంద్రబాబు పాల్గొన్నారు.

పల్స్ పోలియో విజయవంతం చేయండి

స్వర్ణ (కారంచేడు): ఈ నెల 3న జరగనున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా సిబ్బంది కృషి చేయాలని స్వర్ణ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ షాలిని అన్నారు. బుధవారం మండలంలోని స్వర్ణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన పల్స్‌పోలియో సన్నాహక సమావేశంలో మాట్లాడారు. డాక్టర్ హస్మప్రియ, హెచ్‌ఈ మీనాకుమారి, హెచ్‌వీ మాధురీసిఫోరా పాల్గొన్నారు.

అద్దంకి రూరల్: పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారి జయసింహ అన్నారు. బుధవారం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

అంబేడ్కర్ ఆలోచనా విధానాలు కొనసాగించాలి



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న జాతీయ కమిషన్ డైరెక్టర్ వేముల ఎలీషా

పర్చూరు (చినగంజాం): అంబేడ్కర్ ఆలోచనా విధానాలను కొనసాగించాలని జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ డైరెక్టర్ వేముల ఎలీషా అన్నారు. బుధవారం పర్చూరులోని ఓ వివాహ వేడుకలకు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు. బొమ్మల సెంటర్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. నలిగల కిషోర్‌బాబు, బోయిన మోషే, బిళ్లా ఆరోగ్యం, గద్దె జాన్, చింతా సురేష్, బండికళ్ళు రవి, భూషణం, మహేష్, తెలగతోటి సతీష్, కట్టా శ్రీనివాసరావు ఉన్నారు.